క్లుప్తంగా

కుక్కల దాడిలో దుప్పికి గాయాలు



దుప్పికి చికిత్స అందిస్తున్న అధికారులు

వెదురుకుప్పం: మండలంలోని ఎర్రగుంట సమీపంలో ఉన్న అటవీ ప్రాంతం నుంచి జనారణ్యంలోకి వచ్చిన ఓ చుక్కల దుప్పి కుక్కల దాడిలో గాయపడింది. స్థానికుల కథనం మేరకు.. ఎర్రగుంట గ్రామానికి సమీపంలో ఉన్న అటవీ ప్రాంతం నుంచి మంగళవారం ఉదయం ఓ చుక్కల దుప్పి వచ్చింది. అయితే కుక్కలు గుంపుగా దుప్పిపై దాడి చేసి గాయపరిచాయి. స్థానికులు గమనించి కుక్కల బారి నుంచి దుప్పిని రక్షించారు. గాయపడిన దుప్పిని రామచంద్రాపురం మండలం కుప్పం బాదూరు పశువైద్యశాలకు తరలించి వైద్యం అందించారు. పశువైద్యాధికారులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో వారు వచ్చి దుప్పిని తీసుకెళ్లి అడవిలో వదిలేశారు. ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్‌స్వామి దగ్గర ఉండి దుప్పికి వైద్యసేవలు అందించి కాపాడారు.

బలరాం మృతికి సంతాపం



బలరాం మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి

విజయపురం : మండలంలోని ఇల్లత్తూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బలరాం (70) మంగళవారం మృతి చెందాడు. మంత్రి ఆర్కే రోజా సోదరుడు రాంప్రసాద్‌రెడ్డి గ్రామానికి వెళ్లి బలంరాం మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం రోజా చారిటబుల్ ట్రస్ట్ కింద అంత్యక్రియలకు రూ.10వేలు ఆసయం అందించారు. ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు అన్నారు.

పకడ్బందీగా టెన్త్ పరీక్షలు



విద్యార్థులను తనిఖీ చేసి పరీక్షకేంద్రంలోకి అనుమతిస్తున్న పోలీసులు

శ్రీరంగరాజపురం: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా జరిగేలా చూడాలని ఎంఈఓ అరుణాచలంరెడ్డి అన్నారు. మంగళవారం కొత్త పల్లిమిట్ట, శ్రీరంగరాజపురం ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న పదో తరగతి పరీక్షలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎవరూ పరీక్ష కేంద్రాల వద్దకు వెళ్లకూడదన్నారు. సెల్‌ఫోన్లు తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. పోలీస్ సిబ్బంది మాస్ కాపీయింగ్ జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మంగళవారం హిందీ పరీక్షకు 379 మందికి గానూ 377 మంది హాజరైయ్యారని, ఇద్దరు గైర్హాజరు అయినట్లు చెప్పారు.

ఇరువర్గాలపై కేసు

పుత్తూరు: స్థానిక చిల్డ్రన్స్ పార్క్ నిర్మాణ పనుల వద్ద సోమవారం సాయంత్రం జరిగిన ఘర్షణకు సంబంధించి ఇరువర్గాలపై కేసులు నమోదు చేసినట్లు సీఐ ఓబులేశు మంగళవారం మీడియాకు తెలిపారు. తాపీ మేస్త్రీ సునీల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు షణ్ముగరెడ్డి, అతని అనుచరుడు నవీన్‌పై కేసు నమోదు చేశామన్నారు. అలాగే షణ్ముగ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మున్సిపల్ చైర్మన్ హరి, సునీల్‌పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉచిత వైద్యశిబిరానికి స్పందన



ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

నగరి : మండలంలోని తడుకుపేట గ్రామంలో రాష్ట్రీయ సేవాసమితి (రాస్) వారు ఉచితంగా నిర్వహించిన వైద్యశిబిరానికి స్పందన లభించింది. మంగళవారం రాస్, టాటా ట్రస్టు వారు సంయుక్తంగా నిర్వహించిన ఈ శిబిరంలో మహిళా పొదుపు సంఘాల సభ్యులకు బీపీ, షుగర్, హెపటైటిస్, గొంతు, నోటి వ్యాధులకు సంబంధిత పరీక్షలు, గర్భసంచి సమస్యకు సంబంధించిన పరీక్షలు చేశారు. రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, నాగరాజు ఆదేశాల మేరకు నిర్వహించిన శిబిరంలో 175 మంది మహిళలు, పురుషులు వైద్యసేవలు పొందారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకయ్యబాబు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి మూలం ఓటు

- ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోండి
- కమిషనర్ కెఎల్ఎన్ రెడ్డి



మాట్లాడుతున్న కమిషనర్ కెఎల్ఎన్‌రెడ్డి

పుత్తూరు: ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలమని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కెఎల్ఎన్‌రెడ్డి సూచించారు. మంగళవారం సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు పురపాలక సంఘ పరిధిలో ఓటర్లకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు, యువత తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించినట్లు అవుతుందన్నారు. ఉద్యోగులు యువతకు ఓటు హక్కుపై అవగాహన కల్పించి మార్గదర్శకంగా నిలవాలని కోరారు. స్వీప్ ప్రోగ్రాంలో భాగంగా మొబైల్ యాప్, ఆన్‌లైన్ ద్వారా ఓటరు సేవలను వివరించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఏఈలు హేమశేఖర్‌రెడ్డి, కార్తికేయన్, మెప్మా, వెలుగు, సచివాలయం, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

ఓటే వజ్రాయుధం



ఓటు హక్కుపై మానవహారం నిర్వహిస్తున్న డ్వాక్రా సభ్యులు

పాలసముద్రం : ప్రజాస్వామ్యంలో ఓటు ఒక వజ్రాయుధమని, ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకుని, మంచి నాయకులను ఎన్నుకోవాలని ఐకేపీ ఏపీఎం ఫరీద్‌మస్తాన్ తెలిపారు. ఐకేపీ కార్యాలయంలో మంగళవారం డ్వాక్రా సంఘ సభ్యులతో కలసి ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారంతా తప్పనిసరిగా ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని తెలిపారు. మంచి నాయకత్వం కోసం ఓటు వేయడం మన బాధ్యత అన్నారు. అనంతరం ర్యాలీ చేపట్టి మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సీసీ చిరంజీవి, సంఘమిత్ర మురగయ్య, డ్వాక్రా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించండి



ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కళత్తూరు కృపాలక్ష్మి

కార్వేటినగరం: రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమార్తె, జీడీనెల్లూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కళత్తూరు కృపాలక్ష్మి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సురేంద్రనగరం పంచాయతీలో సర్పంచ్ పెరియస్వామి రెడ్డి, ఎంపీపీ లత ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు ఆమెకు పెద్దఎత్తున హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి మాట్లాడుతూ సీఎం జగనన్న గత ఐదేళ్లలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేశారన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుంటే ప్రజలకు మరింత సంక్షేమం చేకూరుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో రెండు బటన్లు నొక్కి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా రెడ్డెప్పను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. తన తండ్రి కళత్తూరు నారాయణస్వామి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా నియోజకవర్గానికి ఎనలేని సేవలు అందించారని, అదే కోవలో తాను ఎమ్మెల్యే అయ్యాక ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అంతకుముందు ఆమె రెడ్డిండ్ల గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజు, మాజీ కన్వీనర్ ధనంజయవర్మ, పద్మనాభశెట్టి, నాగరాజుశెట్టి, శేఖర్‌యాదవ్, ప్రభాకర్‌రాజు, ఎంపీటీసీ ధనశేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ జయచంద్ర, వెంకటరమణ, చందురాజు, నారాయణరాజు, సుజాతమ్మ, సుబ్బులురాజు, దేవులుయాదవ్, వర్మ, వెంకటరత్నం, కృష్ణయాదవ్, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, శేషాద్రి, పయణిరెడ్డి పాల్గొన్నారు.



రెడ్డిండ్ల గ్రామంలో అమ్మవారికి హారతులు పడుతున్న కృపాలక్ష్మి

రవీంద్రారెడ్డికి నివాళి



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

గంగాధర నెల్లూరు: మండలంలోని నెల్లేపల్లి పంచాయతీ చిన్నమిట్టపల్లికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషోర్ రెడ్డి చిన్నాన్న రవీంద్రారెడ్డి(60) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో చికిత్స తీసుకుంటూ మంగళవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి మంగళవారం గ్రామానికి విచ్చేసి రవీంద్రారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

25న వారపు సంత వేలం

గంగాధర నెల్లూరు: 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 2024 ఏప్రిల్ 1వ తేదీ మొదలు 2025 మార్చి 31వ తేదీ వరకు జీడీ నెల్లూరు గ్రామ పంచాయతీలో నిర్వహించే వారపు సంత, షాపింగ్ కాంప్లెక్స్ రూముల కోసం ఈనెల 25వ తేదీ వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి అంజాద్ బాషా తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గంగాధర నెల్లూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వారపు సంత నిర్వహణ కోసం రూ.1,25,000 లను ధరావత్తు సొమ్ముగా చెల్లించాలన్నారు. అదేవిధంగా షాపింగ్ కాంప్లెక్స్ రూముల కోసం రూ.10000 డీడీ రూపంలో పంచాయతీ కార్యాలయంలో 25వ తేదీ 11 గంటల్లోపు డిపాజిట్ చెల్లించి తగు రశీదులు పొంది వేలంలో పాల్గొనచ్చని తెలిపారు.

అధికార నందిపై కరకంఠేశ్వరుడు



భక్తులను కటాక్షిస్తున్న కరకంఠేశ్వరుడు

నగరి : పట్టణ పరిధిలోని కామాక్షి సమేత కరకంఠేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న పంగుణోత్తర బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం కరకంఠేశ్వర స్వామిని అధికార నంది వాహనంపై ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి అభిషేక, అర్చనలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో ఊరేగింపుగా వచ్చిన స్వామివారికి భక్తులు కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతులు ఇచ్చి దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త సుబ్రమణ్యం ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

తల్లిదండ్రుల ప్రోత్సాహం తప్పనిసరి



విజేతలకు జ్ఞాపికలు అందజేస్తున్న అధ్యాపక బృందం

పుత్తూరు: విద్యార్థులకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని స్థానిక ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసులురెడ్డి అన్నారు. మంగళవారం కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కళాశాలలోని అధునాతన సౌకర్యాలను వినియోగించుకుని విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించుకోవాలని సూచించారు. విద్యార్థుల్లోని ట్యాలెంట్‌ను గుర్తించి వారిని ఆయా రంగాల వైపు ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అదే సమయంలో ప్రస్తుత వ్యవస్థలోని సాంకేతిక పరిజ్ఞానం పిల్లల పాలిట శాపంగా మరవకూడదన్నారు. పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గుర్తిస్తూ వారిని సరైన మార్గంలో నడిపించాలన్నారు. డిగ్రీ ద్వితీయ, తృతీయ ఏడాదిలో అత్యధిక మార్కులు సాధించిన 13 మంది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వీరయ్య, అధ్యాపకులు సుజన, వెంకటేష్, తిరుమలయ్య, శ్రీదేవి, నాగేశ్వరరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేరుశనగ పంట పరిశీలన



కొప్పేడులో వేరుశనగ పంటను పరిశీలిస్తున్న ఏఓ

నింద్ర: మండలంలోని కొప్పేడు గ్రామంలో రైతులు సాగు చేసిన వేరుశనగ పంటను వ్యవసాయ అధికారులు మంగళవారం పరిశీలించారు. అందులో పంట దిగుబడిని అంచనా వేశారు. అనంతరం వారు రైతులకు సూచనలు ఇచ్చారు. పంటలో సకాలంలో సస్యరక్షణ చేయడం వల్ల దిగుబడి బాగా వచ్చిందని తెలిపారు. రైతులు పంట సాగులో ఆధునిక పద్ధతులను అనుసరించడం వల్ల ఖర్చులు తగ్గాయన్నారు. భవిష్యత్‌లో పంటల సాగులో రైతులు ఆధునిక పద్ధతులను అనుసరించాలని ఏఓ తులసిరాం అన్నారు. కార్యక్రమంలో రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే నైపుణ్యం పెంచుకోవాలి



విద్యార్థులతో ఇస్రో శాస్త్రవేత్త రామలింగేశ్వర రావు

నగరి : విద్యార్థి దశ నుంచే నైపుణ్యాలను పెంచుకోవాలని ఇస్రో, ఆర్ఈటీఆర్ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ అయినారపు రామలింగేశ్వరరావు అన్నా రు. మంగళవారం ఎస్వీ విద్యానికేతన్‌లో ఆయ న విద్యార్థులు, ఉపాధ్యాయులకు గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్‌పై శిక్షణ అందించారు. ఉపాధ్యాయు లు విద్యార్థుల పట్ల ఎలా మెలగాలి ? వారిలో విద్యపై ఆసక్తిని ఎలా కలిగించాలనే అంశాన్ని విశదీకరించి చెప్పారు. విద్యార్థులకు విజ్ఞానం పెంచుకోవడం ఎంత అవసరమో తెలియజెప్పా రు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యాక్సిడెంట్ కేసులో రెండేళ్ల జైలు



ముద్దాయి గోపికృష్ణ

కార్వేటినగరం: రోడ్డు ప్రమాదం కేసులో ఓ వ్యక్తికి పుత్తూరు కోర్టు రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు జరిమానా విధించింది. కార్వేటినగరం ఎస్ఐ వెంకట కృష్ణ కథనం మేరకు.. తిరుపతి సాయినగర్‌కు చెందిన కేఎస్ హరినాథ్, అతనితో పాటు కుమార్తె యశస్విని పళ్లిపట్టుకు బైక్‌లో వెళ్లి తిరుగు పయనమయ్యారు. ఆర్‌కేవీబీ పేట వద్ద చిత్తూరు–పుత్తూరు జాతీయ రహదారిపై వస్తుండగా అదే క్రమంలో పళ్లిపట్టు నుంచి కార్వేటినగరం గ్రామానికి చెందిన కే.గోపీకృష్ణ కారులో వస్తూ వీరి బైక్‌ను వెనుక నుంచి ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో హరినాథ్ అక్కడిక్కడే మృతి చెందగా కుమార్తె యశస్వినికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు 2021లో కార్వేటినగరం పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా నిందితుడు గోపీకృష్ణను పోలీసులు అప్పట్లోనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసుకు సంబంధించి పూర్తిస్థాయిలో సాక్ష్యాధారాలు సేకరించి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మునీషాబేగం, కోర్టు కానిస్టేబుల్ ఏ.బాబు కోర్టుకు సమర్పించారు. ప్రమాదానికి కారణమైన గోపీకృష్ణను పుత్తూరు అడిషనల్ సివిల్‌జడ్జి గోపాలకృష్ణ ముద్దాయిగా పరిగణిస్తూ తీర్పు వెలువరించారు. ముద్దాయికి రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.6 వేలు జరిమానా విధించారు.

పనులు చేయకుంటే జీతాల నుంచి రికవరీ



మాట్లాడుతున్న ఎస్ఈ కృష్ణారెడ్డి

చిత్తూరు కార్పొరేషన్: మెటీరియల్ డ్రా చేసి పనులు చేయకుండా ఎందుకు పెండింగ్‌లో పెట్టుకుంటున్నారని ట్రాన్స్‌కో ఎస్ఈ కృష్ణారెడ్డి ప్రశ్నించారు. మంగళవారం చిత్తూరు రూరల్ ఈఈ కార్యాలయంలో జరిగిన సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టోర్స్ నుంచి మెటీరియల్ తీసుకున్నా, క్షేత్రస్థాయిలో పనులు ఎందుకు చేయడం లేదని అసహనం వ్యక్తం చేశారు. పనులు పూర్తయిన వెంటనే నివేదికలు పంపాలన్నారు. 2019–2020 వరకు పెండింగ్‌లో ఉన్న వర్క్‌ఆర్డర్లను పదిరోజుల్లో క్లోజ్ చేయకపోతే ఏఈ, డీఈల జీతాల నుంచి రికవరీ చేస్తామని హెచ్చరించారు. వీటిపై పలుమార్లు హెచ్చరించినా ఎటువంటి మార్పు లేదన్నారు. సబ్‌స్టేషన్ల నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాలని తెలిపారు.

ప్రతి నెలా వందశాతం రెవెన్యూ సాధించే విధంగా పని చేయాలన్నారు. బిల్లులు కట్టని ప్రైవేటు సర్వీసులకు సరఫరా ఆపివేయాలన్నారు. కార్యక్రమంలో ఈఈ హరి, డీఈలు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో కేంద్ర బలగాల కవాతు



పాలసముద్రం : కవాతు చేస్తున్న పోలీసు బలగాలు



పచ్చికాపల్లంలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

పాలసముద్రం : ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజా రక్షణ, శాంతి భద్రతలను కాపాడేందుకు మంగళవారం మండల పరిధిలోని గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ డీఎస్పీ పవన్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలను దృష్టిలో ఉంచు కుని కవాతు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శాంతియు త వాతావరణంలో ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కు ను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ భారతి, సిబ్బంది పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో..

వెదురుకుప్పం: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరగాలనే ముందస్తు హెచ్చరికలపై మంగళవారం కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. మండలంలోని వెదురుకుప్పం, పచ్చికాపల్లం ప్రాంతాల్లో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వెదురుకుప్పం ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి అల్లర్లు, అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకూడదన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నియమావళిని పాటించాలని చెప్పారు. ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభపెట్టినా, బెదిరించినా లేక పరోక్షంగా ఇబ్బందులకు గురి చేసినట్లు తెలిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని వారు కోరారు.

గో సంరక్షణ ట్రస్ట్‌కు విరాళం



ఆలయ అధికారులకు విరాళం ఇస్తున్న బెంగుళూరు వాసులు

కాణిపాకం: కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి గో సంరక్షణ ట్రస్టుకు మంగళవారం విరాళాల రూపంలో రూ.2లక్షలు అందింది. బెంగుళూరుకు చెందిన చేతన్ రెడ్డి, రమణారెడ్డి చెరో రూ.లక్ష చొప్పున ఆలయ అధికారులకు అందజేశారు. దాతల కుటుంబ సభ్యులకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కోదండ పాణి, ఇన్‌స్పెక్టర్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

ఏపీపీగా స్వాతి



స్వాతి గోవిందుడు

చిత్తూరు అర్బన్: చిత్తూరు అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి న్యాయస్థానం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ)గా న్యాయవాది ఏ.స్వాతిని నియమిస్తూ రాష్ట్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. చిత్తూరుకు చెందిన ఈమె మూడేళ్లపాటు ఏపీపీగా కొనసాగనున్నారు. అలాగే ఆర్డీవో, జేసీ కోర్టుల్లో జరిగే సివిల్ కేసులకు ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (జీపీ)గా గోవిందుడు సాంబశివుడు సైతం నియమితులయ్యారు. మూడేళ్ల పాటు ఈయన ఈ పదవిలో కొనసాగుతారు